

## 'కంచే చేను మేస్తే'

మద్యం ప్రియులకు అడ్డాగా మారిన గుంతకల్లు ప్రభుత్వాసుపత్రి

03

08

## సుద్దపూస మాటలొద్దు...



- రాజకీయాలు చేయడం మాని అబివృద్ధికి కలిసిరండి
- జగన్‌కు మంత్రి సత్యకుమార్ కౌంటర్

సుద్దపూస మాటల్లాడటం మాని వికసిత ఏపీ కోసం మాతో కలిసిరావాలని వైఎస్ జగన్‌కు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్లో ట్వీట్ చేశారు.

17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 21 జూలై 2024 | పేజీలు 9

# "జై"సీ.. సింహాబలులు !

■ చీటికి మాటికి కేసులు, బహిష్కరణలు మరిచావా?

## మాటలు తూటాల్లా ప్రత్యర్థులకు సవాళ్లు

- జిల్లా వ్యాప్తంగా అభిమానుల్లో పెరుగుతున్న ఆదరణ...
- మాజీ ఎమ్మెల్యే చట్ట విరుద్ధంపై ఘాటైన వ్యాఖ్యలు
- కేతిరెడ్డి పెద్దారెడ్డికి ముచ్చెమటలు పట్టిస్తున్న తండ్రి కొడుకులు







వామ్మో తండ్రి, కొడుకులు ఒకరిని మించి మరొకరు. ధైర్యం వారి అడ్డ.. సాహసం వారి ఊపిరి. రాష్ట్రంలోనే ఏ కుటుంబానికి జరగనంత అన్యాయం జరిగిన కొండలనే ఢీకొట్టేలా ఎదురొడ్డి నిలిచారు. తాడిపత్రి ప్రాంతమంతా జై అనేలా సింహబలులుగా ప్రజల్లో నిలిచారు. రెండు కళ్ళతో చూసే వాళ్ల దృష్టిని బట్టి వారి వ్యవహారం ఉంటుంది. మంచివారికి మంచిగా, చెడ్డవారికి చెడ్డగా, దొంగలు, కేడిగాళ్ళ పాలిట నిక్కర్సైన దిశాలీలు గా వారి వ్యవహారం ఉంటుంది. ఇది "మేజర్ న్యూస్" స్వతహాగా చెప్పిన మాట కాదు.

**అనంతపురం ( తాడిపత్రి), మేజర్ న్యూస్ :**

తాడిపత్రిలో ఎవరిని అడిగినా ఇదే చెబుతారు. ద్రోహం చేసే కుటుంబం వారిది కాదు. అన్యాయాన్ని ప్రశ్నించి అక్రమార్కుల భరతం పట్టడమే ఎజెండాగా ముందుకు సాగారనీ.. అయితే ఇది గత ఎన్నికల ముందు వరకు అందరికీ తెలిసిందే. జెసి ప్రభాకర్ రెడ్డికి వయసు మీద పడింది. ఇక నడవ లేదు. మాటలు తడబడుతు న్నాయి, చేతకాదు అని భావించిన కొందరికి మాత్రం ఆయన మళ్లీ గర్జించే సింహం అని చాటుకుంటున్నాడు..

04 పేజీలో



టిడ్కో గృహాల స్థితిగతులపై

## నివేదిక సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో టిడ్కో గృహాలు వాటి స్థితిగతులు ఎలా ఉన్నాయో సమగ్ర నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న తేదీన పుట్టపర్తి సాయి ఆరామంలో జిల్లా అభివృద్ధితో పాటు పలు అంశాలపై ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాల సమగ్ర నివేదికలపై జిల్లాలోని ఉన్నత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాయో, ఎన్ని పూర్తి అయ్యాయో, టిడ్కో గృహాలు ఏ స్థితిలో ఉన్నాయో సంబంధిత గుత్తేదారులు,ఇంజనీర్లు, మరియు హౌసింగ్ అధికారులు బృందంగా కలిసి గృహాలను పరిశీలించి అందుకు సంబంధించిన పనులు పూర్తి చేయడానికి ఎంత మేరకు నిధులు అవసరమో,టిడ్కో ఇళ్ల నిర్మాణంలో పూర్తి చేయడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలో నివేదికల అందజేయాని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఏపీఐఐసీ కి కేటాయించిన భూములపై సమగ్ర నివేదికనివ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కప్పల బండ, హిందూపురం, మడకశిర, లేపాక్షి, చిలమత్తూరు తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఎలాంటి పనులు చేపట్టాలో వివిధ శాఖల అధికారులు కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ అభివృద్ధి కొరకు కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.చిత్రావతిలో డ్రైనేజీ నీటిని వదలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంత మేరకు నిధులు అవసరమో నివేదికల సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో విస్తృతంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, సీజన్ వ్యాధుల పట్ల ప్రజలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోద్దం లో నిరుపయోగంగా ఉన్న ప్రాథమిక

మిగతా 03 ▸▸

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, భాజా భజంత్రీల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రవేత్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వా మి వారి ఉత్సవమూ ర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు ఆచరించి తదుపరి ఉత్సవమూర్తులను మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. నరసింహా స్వామి వారికి ప్రాకా రోత్సవం నిర్వహించి తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయముఖ మంటపములో కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, సమస్త భక్త జనం పాల్గొన్నారు.



# పట్టుపై జాగ్రత్తలు అవసరం

## అవగాహన సదస్సులో సైంటిస్ట్ హరికిరణ్



కుందుర్పి, మేజర్ న్యూస్ : పట్టు రైతులకు జాగ్రత్తలు అవసరమని సైంటిస్ట్ హరికిరణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆపిలేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ హసీనాబీ అతావుల అధ్యక్షతన పట్టు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైంటిస్ట్ హరి కిరణ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఉషవర్ధన్, నవీన్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టులో మంచి దిగుబడి సాధించాలంటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దానికి వాడాల్సిన విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. పట్టు షెడ్లను ఏర్పాటు చేసుకొనే రైతులకు ఎస్సీ, ఎస్టీ వారికి నాలుగు లక్షలరూపాయలు బీసీ, జనరల్ వారికి మూడులక్షల రూపాయలు రుణ సదుపాయం కలదు అన్నారు. అనంతరం పలువులు పట్టు రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గణేష్, అపర్ణ, పాతన, గోపి, వివిధ గ్రామాలకు చెందిన పట్టు రైతులు పాల్గొన్నారు.

## రసాభాసగా ఓపెన్ ఫోరం...

# లెక్కతేల్చని అధికారులు

## రాత్రి ఎనిమిదైనా నివేదిక తయారు చేయని సిబ్బంది




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** గత సంవత్సరం కాలంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల పై నిర్వహించిన ఓపెన్ కార్యక్రమం శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో రసాభాసగా జరిగింది. ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, పర్వీష్, షేర్ఫ్ నుండి జిల్లాన్ జడ్పిటిసి రాధాస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఓపెన్ ఫోరం ప్రారంభంలోనే అవినీతి అక్రమాలకు సంబంధించి వాగ్ వివాదాల ప్రారంభం కావడంతో స్థానిక ఎస్సై తన సిబ్బందితో ప్రవేశించి సభను సజావుగా జరిగేలా చూశారు. మండల వ్యాప్తంగా 13గ్రామ పంచాయతీలో గత పది రోజుల పాటు సామాజిక తనిఖీ బృందం వివిధ పనులను పరిశీలించి, అందుకు సంబంధించిన అక్రమాలను బయటికి తీసింది. 13గ్రామ పంచాయతీలలో లక్ష డేబ్బేవేల రూపాయలు అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా బయటపడింది. ఇందుకు సంబంధించి మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలలో జరిగిన పలు రకాల పనులు అందుకు కేటాయించిన నిధులు, అక్కడ జరిగిన అవినీతిపై నివేదికను తయారుచేసి పాత్రికేయులకు అందించాల్సిన అధికారులు రాత్రి 8గంటల దాటిన పత్రికలకు సమాచారం ఇవ్వకపోవడంపై అంతర్యం ఏమిటనేది తెలియాల్సి ఉంది. ఓపెన్ ఫోరం పూర్తి నివేదిక తయారు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారా లేక అవినీతిని దాస్తున్నారా ప్రజలకు ప్రశ్నర్థకంగా మిగిలింది.

## అంగన్వాడి కార్యకర్తపై

# చర్యలు తీసుకోవాలి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండకమర్ల పంచా యతీ వీరప్పగారి పల్లి గ్రామానికి చెందిన మినీ అంగన్వాడి కార్యకర్తపై చర్యలు తీసుకోవా లని శనివారం గ్రామస్తులు, ఆర్ సి పి నాయకులు, తహసి ల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. సందర్భంగా గ్రామస్తులు, ఆర్ సి పి నాయకులు మాట్లాడు తూ అంగన్వాడీ కార్యకర్త విధులు సక్రమంగా నిర్వహించ లేదని, ప్రభుత్వం అందించే పౌష్టికాహార, వస్తువులు అందించలేదని విధులు కూడా సరిగా నిర్వహించదని వారు ఆరోపించారు. ఈ సమస్యపై ఇదివరకే సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారు లకు ఫిర్యాదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనే యులు, మహిళలు, ఆర్ సి పి నాయకులు, మున్నా, రామచంద్ర, పాటు పలువురు న్నారు.

# తెలంగాణ సీఎంను కలిసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి

## కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సమ్మిట్ 2024లో పాల్గొన్న దగ్గుపాటి

## దగ్గుపాటికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ కన్వెన్షన్ లో నిర్వహించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సమ్మిట్ (కేజీఎఫ్) 2024లో ఎమ్మెల్యే దగ్గుపాటి హాజర య్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. ఎమ్మెల్యేగా గెలిచిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్, తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావుని కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కమ్మవారు ఏ రంగంలో ఉన్నా.. అక్కడ ఉన్నత శిఖరాలకు వెళ్లడంతో పాటు సేవా భావాన్ని మరువర న్నారు. పది మందికి సాయం చేయడం లేదా ఉపాధి కల్పించడం వంటివి కమ్మ సామాజిక వర్గంలో ఎక్కువగా ఉంటాయన్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వారు సొంత ప్రాంతం కోసం ఏదైనా చేయాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.

# రేపు పెన్నహోబిలం ఆలయ ఆదాయ వనరులకు బహిరంగ వేలం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహో బిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయా నికి ఆదాయాన్ని సమకూర్చే వనరులకు రేపు (సోమవారం) 10గంటలకు బహి రంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ తెలిపారు. శనివారం ఆలయ అధికారి బహిరంగ వేలానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆలయానికి ఆదాయాన్ని సమకూర్చే తలనీలాల సేకరణ, కొబ్బరి చిప్పల సేకరణ, సంవత్సరం పాటు ఆలయములో టెంకాయలు అమ్ముకోవడానికి దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో బహి రంగ వేలం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతి అం శానికి రూ.లక్ష ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచిం చారు. హిందువులకు మాత్రమే వేలంలో పాల్గొనేందుకు వెసులుబా టు ఉంటుందని తెలిపారు. బకాయిలు ఉన్నవారు వేలంలో పాల్గొ నేందుకు అనర్హులని గుర్తు చేశారు. దేవదాయశాఖకు సంతృప్తి కరంగా లేకుంటే వేలాన్ని వాయిదా వేయడానికి, రద్దు చేయడానికి పూర్తి అధికారం ఉంటుందని చెప్పారు. దేవదాయ శాఖ అధికారులు సూచించిన నిర్దేశిత ధరలకు మాత్రమే టెంకా యలను ఆలయంలో విక్రయించాలని, అలా కాకుండా అధిక ధరల కు విక్రయిస్తున్నట్లు భక్తుల నుంచి ఫిర్యాదులు అందితే సదరు వేలాన్ని రద్దు చేస్తామని ఆలయ అధికారి కె.విజయ్ కుమార్ తెలిపారు.

# వర్షాలపై ఎంపీడీవో కార్యాలయంలో తహశీల్దార్, ఎంపీడీవో సమీక్ష సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం వరదలు, వర్షాలపై మండల స్థాయి అధికారులతో తహసిల్దార్ హరినాథరావు, ఎంపీడీవో సుబ్బరాజు శనివారంసమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరదలు, వానలు ఈదురు గాలుల వల్ల విపత్తుల సంభవిస్తే అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్, ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం పౌర్ణమి సందర్భంగా అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాల యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. కావున భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్: నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో పేద కుటుంబానికి ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మల మురళి మూడు నెలలకు సరిపడా నిత్యవసరాలను పంపిణీ చేశారు. అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముంటున్న వెంకప్ప, పద్మావతిలో అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.ఏ పని చేయలేని పరిస్థితుల్లో ఉన్నవారికి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న నిర్మలమురళి శనివారం వారికి మూడు నెలలకు సరిపడా నిత్యవసరాలలో అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. సౌజన్య పుట్టినరోజు అలాగే వాణిశ్రీ, బద్రీనాథ్ వారి కుమారుడు శ్రేయస్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో ఈ కార్యక్రమం చేసామన్నారు. పేదలకు బాధ్యతగా తమ వంతు సహాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి

## -సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశ్



**ధర్మవరం మేజర్ న్యూస్** అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి వెం కటేశ్,జిల్లా ఉపాధ్యక్షురాలు దిల్షాట్లు పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం సీఐటీయూ మండల కార్యదర్శి అయూబ్ఖాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశ్ జిల్లా ఉపాధ్యక్షురాలు దిల్షాద్ లు మాట్లాడుతూ..సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అంగన్వాడీ మి నీవర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, ఎన్నికలకుముదుకార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్మికులకు సం క్షేమపథకాలను అమలుచేయాలని, పెన్సనోసౌకర్యాన్ని ఏర్పాటుచేయాలని, రిటైర్మెంట్ బెనిపిట్స్ను అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ నూతన కన్వీనింగ్ కమిటని ఎంపికచేశారు. నూతన కమిటీ కన్వీనర్గా జేవీరమణ, కో కన్వీనర్ గా అయూబ్ఖాన్, ఎల్ ఆదినారాయణ, బాబులను ఎంపికచేశారు.ఈకార్యక్రమంలో రైతుసంఘంజిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, మున్సిపల్ కార్మికసంఘం నాయకులు ముకుంద, చెన్నకేశవ, వెంకట, అంగన్వాడీ, హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా బలం ఆధ్వర్యంలో
# పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్



**బహుజన విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ చందు నాయక్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రజాబలం బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజాబలం బహుజన విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ చందు నాయక్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శివ బావ కలిగిన డిగ్రీ బీఈడీ బీఎడ్ ఇంటర్ చదువుకున్న ట్యూటర్లు కావాలని వారికి నెలకు 2500 గౌరవ వేతనం అందించడం జరుగుతుందన్నారు. అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువు ఒకటే అని ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నదే ప్రజా బలం బహుజన విద్యార్థి సంఘం లక్ష్యమని చందు నాయక్ పేర్కొన్నారు.

## టిడ్కో గృహాల స్థితిగతుల
# నివేదిక సిద్ధం చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆరోగ్య కేంద్రాన్ని పునర్ నిర్మించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రత్నగిరి, బై రామపురం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. నీరు చెట్టు పనుల బిల్లులు పెండింగ్ పై ఆరా తీశారు.రత్నగిరి రిజర్వాయర్, రాళ్లపల్లి, జిల్లేడు బండ రిజర్వాయర్ పనులపై ఆరా తీశారు, డిఆర్డిఏ,డ్వామా, జల జీవన్ మిషన్, పంచాయ తీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పలు పనులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ.పిడి నరసయ్య, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ భాషా, ఏపీఎంఐపీ పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, డిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పిడి వెంకటరమణారెడ్డి, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లికార్జునయ్య, జెడ్ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, జిల్లా వైద్యాధికారి మంజువాణి తదితరులు పాల్గొన్నారు.

# 'కంచే చేను మేస్తే'

## మద్యం ప్రియులకు అడ్డాగా మారిన గుంతకల్లు ప్రభుత్వాసుపత్రి





గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : "కంచే చేను మేస్తే" అన్న చందంగా గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది నిర్వాకం తీరులో గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మద్యం ప్రియుల అడ్డాగా మారింది. ఓవైపు రోగులకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారులు ఆసుపత్రి భద్రతల నిర్వహణ బాధ్యతలలో సెక్యూరిటీ గార్డుల నిర్వాకం తో ఆసుపత్రి ప్రాంగణంలో పట్టపగలే మద్యం సేవిస్తూ ఉండడం ఎంతవరకు సమంజసం సదర ప్రాంతంలో గత కొన్ని ఏళ్ళుగా మద్యం సేవించడం కొనసాగుతున్న ఆసుపత్రి వైద్యాధికారులు చోద్యం చూస్తున్నట్లు స్థానికులు గుసగుసలు వినిపిస్తున్నాయి. వారి పట్ల చర్యలు ఏమాత్రం లేకపోవడంతో వారు జల్సాల ఆధిపత్యంకు కొలువుగా గుంతకల ప్రభుత్వ ఆసుపత్రి దీనస్థితికి దిగజారుతున్నా అధికారులు పట్టించుకోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. సదరు సంఘటనాలపై ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పర్యవేక్షణ అధికారి సదరు మద్యం ప్రియులను నిలదీసినట్లు సమాచారం కాగా అందులో ఓ సెక్యూరిటీ సిబ్బంది మద్యం మత్తులో వాదనలకు దిగుతూ ఎమ్మెల్యే సమీప బంధువు నంటూ బెదిరించినట్లు విశ్వసనీయ సమాచారం కాగా పలువురు సెక్యూరిటీ సిబ్బందితోపాటు ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు, 108 పైలెట్లు సంయుక్తంగా మద్యం సేవిస్తూ ఉండడం విశేషం. ఏది ఏమైనా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి రోగుల ప్రాణాపాయం రక్షణగా వైద్య సౌకర్య సేవలకు ఉపక్రమిస్తున్నారు. మరోవైపు వారి సేవలకు భంగకరంగా సెక్యూరిటీ సిబ్బంది సేవలు కంచే చేను మేస్తే అన్న చందంగా మద్యం బానిసలుగా తారస పడుతుండటం ఎంతవరకు సమంజసము వైద్య అధికారుల విజ్ఞతకే తెలియాలి సదరు మద్యం ప్రియుల పట్ల జిల్లా ఉన్నత వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చిరస్మరణీయుడు పోరాటయోధుడు
# కామ్రేడ్ లక్ష్మన్నకు అశ్రునివాళి

**వందలాదిగా తరలి వచ్చిన జనం**

**కదంతొక్కిన ఆంధ్ర, కర్ణాటక కామ్రేడ్లు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రముఖ కమ్యూనిస్టు నేత కుందుర్పి మండల రాజకీయ కురువృద్ధులు, విశ్రాంత ఉపాధ్యాయులు కామ్రేడ్ లక్ష్మన్న అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం కుందుర్పిలో వందలాది జనం మధ్య జరిగాయి. ఎర్రజెండాలతో అందంగా అలంకరించిన రథంపై లక్ష్మన్న మృతదేహాన్ని ఉంచి మార్కెట్, రామాలయం పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక గ్యాస్ గోడాన్ వరకు లక్ష్మన్న అమరహై, ఆయన ఆశయాల సాదిస్తామంటూ దిక్కులు పేక్కటించేలా నినాదాలు చేస్తూ అంతిమ యాత్ర నిర్వహించారు. అంత్యక్రియల అనంతరం సిపిఐ మండల కార్యదర్శి శివలింగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక మంది వ్యక్తులు లక్ష్మన్నతో ఉన్న సంబంధాలను ఆయన ఉపాధ్యాయుడిగా, ప్రజాప్రతినిధిగా మండలానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, నాయకులు నారాయణస్వామి, సంజీవప్ప తాలూకా కార్యదర్శి గోపాల్, కర్ణాటక కమ్యూనిస్టు పార్టీ నేతలు శివరుద్రప్ప, రామకృష్ణ ఎస్టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కృష్ణమూర్తి, రేవన్న మహిళా సమైక్య జిల్లా నాయకురాలు అమీన, భాగ్యమ్మ ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, గాయకులు లెనిన్ బాబు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నేత హనుమంతు, కుందుర్పి, శెట్టూర్, కళ్యాణదుర్గం, కంబదూర్ మండలాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కుందుర్పి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ధనంజయ వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న చేసిన సేవలను కొనియాడుతూ ప్రజానాట్య మండలి కళాకారులు లక్ష్మణమూర్తి, రఘువీర, బొమ్మలింగ మహేష్ లు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. లక్ష్మణ సంస్మరణ కార్యక్రమాన్ని ఆగస్ట నాలుగో తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# తాగునీటి ఎద్దడిని తీరుస్తాం

## గుమ్మనూరు నారాయణ



**పామిడి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గంలోని గుత్తి పట్టణంలో తాగునీటి ఎద్దడిని తీరుస్తామని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని పెన్నానదిలోని సత్యసాయిబాబా పంప్ హౌస్ లను, పైపులైన్ పనులను శనివారం ఆయన పరిశీలించారు. గుత్తి పట్టణంలో ప్రజలకు తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే దాదాపు 60 శాతం తాగునీటి సమస్యలను తీర్చామన్నారు. పైపు లైన్ ఏర్పాటు, 24 గంటల విద్యుత్ సరఫరా సౌకర్యం పూర్తయితే గుత్తి పట్టణానికి తాగునీటి సమస్యకు శాశ్విత పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయనవెంట సత్యసాయిబాబా వాటర్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**పామిడి, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ మొక్కలతోనే సాధ్యపడుతుందన్నారు. మొక్కలువల్ల వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు. పచ్చని చెట్లతోనే ప్రాణ వాయువు అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్రెడ్డి, ఈఓఆర్డీ శశికళ, ఎంపీపీ భోగాతి మురళిమోహన్రెడ్డి, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనిమరెడ్డిపల్లి, కోనంపల్లి గ్రామాలలో ఇన్నీ ట్యూషనల్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద పాఠశాల ఆవరణంలో శనివారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, హరికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సర్పంచులు, గ్రామ నాయకులు సచివాలయ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

**డీఎం హెచ్ఓ భ్రమరాంబికాదేవి**



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని డీఎంఅండ్ హెచ్ఎ భ్రమరాంబికాదేవి పేర్కొన్నారు. పట్టణంలోని పలు కాలనీలలో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా నిల్వ ఉండిన నీటిలో గంబుషియా చేపలు వదిలారు. అనంతరం సీహెచ్సీ హాస్పిటల్లో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో సమావే శమయ్యారు. అతిసారాపై అలసత్వం వహించవద్దన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనుపమ, సీహెచ్సీ వైద్యాధికారి శివకార్తీక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గురు పౌర్ణమి మహోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామాలలో షిరిడి సాయి బాబా దేవాలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు ఆదివారం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం ఆషాడ శుక్ల పౌర్ణమి దక్షిణాయనం ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజా కార్యక్రమం వివరాలు ఉదయం 5:15కు షిరిడి సాయిబాబాకు కాకడ హారతి 6గంటలకు శ్రీ మహాగణపతి పూజ, దత్తాత్రేయ స్వామి వారికి పూజ, సాయిదునిపూజ, నందీశ్వర పూజ, షిరిడి సాయికి పంచామృతాభిషేకం, అష్టోత్తర పుష్పార్చన, మంత్రపుష్పం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం 7గంటలకు షిరిడి సాయిబాబా వారికి భక్తులచే అభిషేకాలు ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12గంటల నుండి 2గంటల వరకు కడప జిల్లా చిన్న సింగంపల్లి గ్రామం రామచంద్ర గురువు ఆధ్వర్యంలో జైశ్రీరామ్ మహిళా సభ్యులచే కోలాట కార్యక్రమం 12గంటలకు మధ్యాహ్న హారతి, సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ గ్రామోత్సవం ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 6:15కు ధూప్ హారతి 8:30 శేజ హారతి నిర్వహించేదరు. రాత్రి 9గంటలకు రాష్ట్రస్థాయి భజన పోటీలో నిర్వహిస్తారని, పోటీలలో ప్రతిభ కనబరిచిన భజన బృందాలకు ఉత్తమ బహుమతులు, నగదు బహుమతులు ఇవ్వబడనని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున గురు పౌర్ణమి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్ర పాత్రలగుదురని కోరారు.



## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో
# పూర్వ విద్యార్థుల సమావేశం..

### ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఇన్చార్జి వీసీ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో అల్యూమిని మీట్ యాన్యువల్ డే సందర్భంగా శనివారం కళాశాల ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ పూర్వ విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ... తను కూడా పూర్వ విద్యార్థి అయి ఇలాంటి పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొనడం మా అదృష్టమని, పూర్వ విద్యార్థులు కళాశాలకు పట్టు కొమ్మల్లాంటి వారని తెలిపారు. ఈ కళాశాలలో చదివిన వారు అనేక గొప్ప గొప్ప పదవులలో ఉన్నారని, పూర్వ విద్యార్థులు చాలా నిబద్ధత కలిగిన వారని తెలిపారు. ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు మీ అనుభవాలు మీ సలహాలు, సూచనలు ఎప్పటికి ఉండాలని కోరారు. పూర్వ విద్యార్థులు కళాశాలకు తోడుగా ఉండాలని, అల్యూమిని అసోసియేషన్ కళాశాలకు బలమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. ఈ కళాశాల వలనే అనేక మంది అనేక మంచి మంచి పదవులు అధిరోహించరని, కుటుంబంతో కలిసిన అనుభూతి ఉంటుందని తెలిపారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ఇతర దేశాలలో ఉద్యోగం చేయడం వలన కళాశాలకు మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. యూనివర్శిటి అభివృద్ధి లో అల్యూమిని సభ్యుల సలహాలు, సూచనలు ఎప్పుడు తీసుకుంటామని తెలిపారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులను గైడ్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, అల్యూమిని డైరెక్టర్ ఆచార్య పి. సుజాత, ఆచార్య కే. హేమ చంద్రా రెడ్డి, ఆచార్య సి. శోభ బిందు, ఆచార్య దుర్గా ప్రసాద్, ఆచార్య ఆచార్య బాల నరసయ్య, ఆచార్య ప్రశాంతి, ఆచార్య విశాలి గోర్పడే, ఆచార్య భవాని, ఆచార్య కే.ఎఫ్. భారతి, ఆచార్య ఎ.పి. శివ కుమార్, డాక్టర్ విష్ణు వర్ధన్, డాక్టర్ ఎం. రామ శేఖర రెడ్డి గారు, డాక్టర్ అజిత, డాక్టర్ కళ్యాణి రాధా, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ శారద, డాక్టర్ అరుణ మస్తాని, డాక్టర్ విజయ లక్ష్మి, మాజీ ఆచార్యులు వి. శంకర్ (అనేక వైస్ ప్రెసిడెంట్) జోజిరెడ్డి రెడ్డి, శివ లింగా రావు, పూర్వ విద్యార్థులు ప్లెంజేరి శంకర నారాయణ (1970 బ్యాచ్), కే. శ్రీనివాసన్ (1968 బ్యాచ్), జి.మోహన్ (1966 బ్యాచ్), పి. భాస్కర్ బాబు (1967 బ్యాచ్), జి. రాధా కృష్ణ (1986బ్యాచ్), బి. రాజా బాబు (1997 బ్యాచ్), జి. పూర్ణ చంద్ర రావు (1980 బ్యాచ్), వై.వి.వి ప్రసాద్, (1980 బ్యాచ్), లక్ష్మణ నాయుడు (1992 బ్యాచ్), రఘుత్తమ రావు (1967 బ్యాచ్) భోధన, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ రిజిస్ట్రార్‌గా ఆచార్య కృష్ణయ్య..

### నియామక ఉత్తర్వులు అందజేసిన ఇన్చార్జి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యా లయం ఇంచార్జ్ ఉపకుల పతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ గా ఆచార్య యస్. కృష్ణయ్య పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు నాపై నమ్మకం ఉంచి ఈ భాధ్యతను అప్పగించారని, వాటిని సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఉపకులపతి నేతృత్వంలో విశ్వవిద్యాలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ పదవి నాకు కు ఇచ్చినందుకు ఉపకులపతి హెచ్. సుదర్శన రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్బంగా యూనివర్సిటీ డైరెక్టర్లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు.





## ఆయిల్ పామ్ తోటల సాగు...
# ఆదాయం బాగు

### రాకెట్ల రైతు సేవా కేంద్రంలో అన్నదాతలకు అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సాగుకు అనుకూలమైన అన్ని రకాల నేలల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి అందించే ఆయిల్ ఫామ్ తోటల సాగుకు రైతులు తమ దృష్టిని సారించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఫిరోజ్ ఖాన్, ఉరవకొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల రైతు సేవా కేంద్రంలో శనివారం ఉద్యాన శాఖ అధికారులు ఆయిల్ ఫామ్ మొక్కల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు మాట్లాడుతూ భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ వారి సాంకేతిక సహకారంతో వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనకు తోడ్పాటునందిస్తుందని భరోసా కల్పించారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన 4 ఏళ్లు దాటిన అనంతరం కాపు మొదలై, తదనంతరం మూడు దశాబ్దాల పాటు నిరంతర దిగుబడితో, గణనీయమైన నిరంతర ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ నూనె పంట అని, మార్కెట్లో ఎప్పుడూ డిమాండ్ ఉన్న పంట అని గుర్తు చేశారు. ఎకరాకు 50మొక్కలు సాగు చేయాలని, మొక్క ఖరీదు రూ 193 లు అని అన్నారు. ఆయిల్ ఫామ్ ఒక్క విదేశీ మొక్క అని, వీటిని థాయిలాండ్, ఇండోనేషియా, కోస్తారిక దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు తుఫాను, వడగండ్ల వానలు, ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకుంటుందని, తెగుళ్లు, చీడపీడలు ఇతర పంటలతో పోల్చుకుంటే చాలా తక్కువ అని గుర్తు చేశారు. నీరు నిలవని లోతైన ఒండ్రు నేలలు, అధిక సేంద్రీయ పదార్థం కలిగి, నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగిన నేలలు ఆయిల్ సాగుకు అనుకూలమని చెప్పారు. పంట అధిక దిగుబడికి సమృద్ధిగా సాగునీరు అవసరమని, వేసవికాలంలో కూడా పుష్కలంగా నీరు అందించే బోరుబావుల కింద ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేయడం మేలన్నారు. పంట సాగు చేసిన మూడు సంవత్సరాల వరకు అదనపు ఆదాయం కోసం పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పసుపు, నువ్వులు, జామ, అరటి, శనగ, కంది, మిరప, పొగాకు, మినుము, పెసర, కూరగాయలు అంతర పంటలుగా వేసుకోవచ్చన్నారు. ఇతర పంటలతో పోలిస్తే వ్యవసాయ కూలీల అవసరం చాలా తక్కువ అని, ఒక కూలీతో 15 నుంచి 20 ఎకరాలు సాగు చేసుకోవచ్చని సూచించారు. ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలులో దళారి వ్యవస్థకు ఆస్కారం ఉండదని, నేరుగా రైతుల నుంచి కంపెనీ వారు ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేస్తారని భరోసా కల్పించారు. ఉరవకొండ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టు కింద ఉరవకొండ, వజ్రకరూర్, కూడేరు మండలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఒక్కో మండలానికి 50 హెక్టార్లు చొప్పున 150 హెక్టార్లను ఎంపిక చేసినట్లు ఉద్యాన శాఖ అధికారులు చెప్పారు. ప్రతి ఏడాది ఆయిల్ ఫామ్ గెలలకు ప్రభుత్వమే ధరలను ప్రకటిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఫిరోజ్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సుమంత్ రెడ్డి, ఆదర్శ రైతులు నెట్టెం రామ్మోహన్, దేవినేని సుమతి, శ్రీనివాసులు, క్రాంతి, సన్నప్పయ్య , రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ ఆంజనేయస్వామి, దుగ్గెమ్మ దేవాలయాల్లో జలధి పూజ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దకుంట గ్రామంలో ఘనంగా జలది పూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాస శనివారం శ్రీ ఆంజనేయ స్వామి, దుగ్గెమ్మ దేవాలయంలో జలధి పూజ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ అని పూజా కార్యక్రమాలలో భాగంగా పెన్నా నది పరివాహక వద్ద గంగపూజ నిర్వహించి కళశాలతో నీటిని తీసుకువచ్చి గ్రామంలోని దేవాలయాల్లో మూల విరాట్‌కు పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులకు పూనకంపుని రైతులకు పంటల దిగబడుల గురించి తెలిపారు. ఈ సంవత్సరం పంటలు దిగబడికి అనుకూలమైన ఖరీఫ్, రభీ రెండు పంటలు అనుకూలమని ఈ సంవత్సరం రైతులకు పంటలు అనుకూలంగా నాలుగు భాగాలుగా పండుతాయని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి సవితమ్మ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఆర్థిక శాఖా మంత్రి వర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు యనముల రామకృష్ణను మర్యాద పూర్వకంగా వారి నివాసంలో బీసి, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమ శాఖ, మరియు చేనేత మరియు జౌళి శాఖా మంత్రివర్యులు సవితమ్మ కలవడం జరిగింది.

# "జై" సీ... సింహాబలులు!

▸▸ మొదటి పేజీ తరువాయి

### మాటల తూటాలతో ప్రత్యర్థులకు సవాళ్లు



యువ ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి విషయానికి వస్తే చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచి తాడిపత్రి ప్రజల అందరి మన్ననలు పొందుతున్నాడు. తనకు గన్మెన్లు వద్దని ప్రజల వద్దనే ఉంటానని, ప్రజలతో మమేకమై ప్రజల బాగోగుల కోసమే పనిచేస్తా నని అందరికీ అర్థమయ్యేలా తెలియజేసి ప్రజల్లోకి నికార్సైన నేతగా ముందుకు పోతున్నాడు.

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు

మాపై మా కుటుంబాలపై మా పార్టీ నాయకులపై నీవు పవర్ లో ఉన్నావని కేతిరెడ్డి పెద్దారెడ్డి చీటిమాటికి కేసులు పెట్టి, జిల్లా బహిష్కరణ చేయించడం అప్పుడే మరిచావా? పోలీస్ అధికారులను చేతల్లో పెట్టుకుని నీవు మాకు పెట్టిన ఇబ్బందులు మరిచావా? ఎన్ని అక్రమ కేసులు పెట్టావు.. ఎన్నిసార్లు మమ్మల్ని జైలుకు పంపించావు. అప్పుడే మరిచిపోతే ఎలా.. పవర్ లోకి వచ్చాం. మా పవర్ ఏంటో కూడా నీకు చూపిస్తాం. మీ ఇష్టం వచ్చినట్లు చట్టాలను మార్చుకొని చట్టం మీకు ఒకరికే చుట్టం అనేలా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన మీ తీరును గుర్తు చేస్తాం. ఇక నీకు దినదినము నిద్రలేని రాత్రులే అనేంత పని చేస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్న మాటలు ఇంతకాలం ఎంతో క్షోభించిన ఆయన అభిమానుల్లో కొండంత ఉత్సాహాన్ని తెస్తుందని తెలిసింది.

### అభివృద్ధితో పరుగులు పెట్టనున్న తాడిపత్రి

మున్సిపల్ చైర్మన్ గా జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేగా జెసి అస్మిత్ ఇద్దరి ఆలోచనలకు పదును పెడితే ఇక అభివృద్ధి ఆ ప్రాంతంలో ఆగమన్న ఆగదు అన్నది అక్కడి ప్రజల వాదన. ఏపీలోనే తాడిపత్రి మున్సిపాలిటీ టాప్ ప్లేస్ లో తీసుకెళ్లిన ఘనత వారి కుటుంబానికి సొంతం. ప్లాస్టిక్ నిషేధం, ఆహ్లాదకరమైన పార్కులు, పరిశుభ్రతకు పెద్దపీట వేసి తాడిపత్రిని ఆదర్శంగా తీర్చిన ఘనత వారిది. అలాంటిది కొడుకు ఎమ్మెల్యే, తండ్రి మున్సిపల్ చైర్మన్ అయ్యారు ఇంకేముంది. అభివృద్ధితో తాడిపత్రి పరుగు లు పెట్టడం ఖాయమని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

# నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్

**– రూ. 2లక్షల విలువగల నగల బ్యాగును అందజేసిన అసిస్టెంట్ మేనేజర్**



కదిరి, మేజర్ న్యూస్: కదిరి నుంచి రాయచోటికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు నందు నంబుల పూలకుంటకు చెందిన మహిళ ప్రయాణికురాలు బస్సులో తన హ్యాండ్ బ్యాగ్ మర్చిపోయింది. ఈ విషయాన్ని గమనించిన బస్ డ్రైవర్ నాయక్ మరిచిపోయిన మహిళ వివరాలను తెలుసుకొని ఆ బ్యాగులు భద్రపరిచా రు. అందులో రెండు లక్షల విలువగల బంగారు నగలు ఉన్నట్లు తెలిపారు. శనివారం పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో బాధితురాలికి అసిస్టెంట్ మేనేజర్ హరిత చేతుల మీదుగా పోగొట్టుకున్న బ్యాగు ను అందజేశారు. నిజాయితీని చాటుకున్న ఆర్టిసి డ్రైవర్ జూలా నాయక్ ను అసిస్టెంట్ మేనేజర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు సుబ్బయ్య, ఎన్ఎంయు డిపో కార్యదర్శి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నేడు గురు పౌర్ణమి వేడుకలు..

**–ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 వరకు విశేష పూజ కార్యక్రమాలు..**
**– షిరిడి సాయిబాబా దేవాలయ చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు**



కూడేరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సుప్రసిద్ధ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడు కలు అటహాసంగా నిర్వహిస్తున్నారు. శనివారం సాయం త్రం స్వామివారి ఊరేగింపును ఎంతో శోభాయమానంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు కా కడ హారతి, 6 గంటలకు సామూహిక అభిషేకం, వెండి సింహాసనం అలంకరణ మహా మంగళహారతి, 9 గంటలకు మహాగణపతి నవగ్రహ మృత్యుంజయ సాయినాథ దత్తాత్రేయ విష్ణు సహస్రనామ హెూమాలు, 12 గంటలకు మహా మంగళ హారతి, సాయంత్రం 6 గంటలకు సాయం సంధ్య హారతి, ఏడు గం టలకు ధ్వజ పూజ ప్రాకారోత్సవం ధ్వజోరహణం మహా మంగళహారతి, 7:30 గంటల కు ప్రసాద వినియోగం, రాత్రి 10 గంటలకు శేజ హారతితో కార్యక్రమాలు ముగుస్తా యని శ్రీ షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్, ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆత్మగౌరవం కాపాడటమే సమిష్టి లక్ష్యం

**– కేజీఎఫ్ సదస్సులో నల్లాని రాజేశ్వరి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :సమాజంలోని అన్నివర్గాల్లో ఆత్మగౌరవాన్ని కాపాడటమే కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కేజీఎఫ్) సమిష్టి లక్ష్యమని ప్రముఖ రచయిత్రి, సామాజికవేత్త నల్లాని రాజేశ్వరి అన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కేజీఎఫ్ వ్యవస్థాపక ఛైర్మన్ జెట్టి కుసుమకుమార్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్లో ప్రారంభమైన ప్రథమ కమ్మ గ్లోబల్ సమ్మిట్ లో ప్రతినిధిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వివిధ రంగాల్లో నిపుణులు తమ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలన్నారు. కమ్మవారి చరిత్ర, త్యాగనిరతి, సేవా తత్పరతను చాటి చెప్పాలన్నారు. అనంతరం జెట్టి కుసుమ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డెంటల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ వట్టికొండ హరిదేవరాయ చౌదరి, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సిఈఓ గుత్తా హరి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యంపై శింగనమల పోలీసుల దాడులు

**– ఒకరి అరెస్టు... 960 మద్యం బాటిళ్లు, రూ. 25 వేల నగదు, కారు స్వాధీనం**
**– గోవా నుండి పెద్దపప్పూరు, పరిసర గ్రామాలకు అక్రమంగా తరలింపు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శింగనమల పోలీసులు అక్రమ మద్యంపై దాడులు నిర్వహించారు. ఒకర్ని అరెస్టు చేసి 960 మద్యం బాటిళ్లు, రూ. 25 వేల నగదు, కారు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు... శింగనమల సి.ఐ శ్రీధర్, ఎస్సై చంద్రశేఖర్ లకు పక్కా సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి ఉల్లికల్లు గ్రామం వద్ద దాడులు చేశారు. పెద్దపప్పూరు మండలం అమళ్లదిన్నె గ్రామానికి చెందిన నల్లాని శివప్రసాద్ తన కారులో అక్రమంగా వివిధ రకాల బ్రాండ్లకు సంబంధించి 180ml కల్గిన 960 బాటిళ్లను తరలిస్తున్నట్లు వెలుగు చూసింది. గోవా నుండి అక్రమంగా తరలించి జిల్లాలోని పెద్దపప్పూరు, పరిసర గ్రామాలలో అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తూ పోలీసులకు చిక్కాడు. ఈనేపథ్యంలో అతనిని అరెస్టు చేసి కారుతో సహా 960 మద్యం బాటిళ్లు, రూ. 25 వేల నగదు సీజ్ చేశారు.



# 2,158 హెక్టార్లల్లో పంటల సాగు..

**– రూరల్ మండల వ్యవసాయాధికారిణి శశికళ**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలో 2024 ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు 2,158 హెక్టార్లల్లో వేరుశెనగ, కంది, ఇతర ప్రధాన పంటలను రైతులు సాగు చేశారని మండల వ్యవసాయధికారిణి శశికళ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ రూరల్ మండలంలో సాధారణ సాగు విస్తీర్ణం మొత్తం 11,400 హెక్టార్లుగా ఉందన్నారు. ఇందులో వేరుశెనగ సాధారణ సాగు విస్తీర్ణం 5,435 హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 516 హెక్టార్లు సాగు చేశారన్నారు. కంది సాధారణ సాగు విస్తీర్ణం 2,638 హెక్టార్లు ఉండగా 1402 హెక్టార్లు సాగు చేశారన్నారు. మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 296 హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 37 హెక్టార్లు సాగు చేశారన్నారు. ఆముదం పంట సాధారణ సాగు విస్తీర్ణం 264 హెక్టార్లు ఉండగా 117 హెక్టార్లల్లో ఇప్పటి వరకు సాగు చేశారన్నారు. పత్తి పంట సాధారణ సాగు విస్తీర్ణం 121 హెక్టార్లు ఉండగా 86 హెక్టార్లు సాగు చేశారని తెలిపారు. ఖరీఫ్ పంటల సాగు సందర్భంగా రైతులకు విత్తనశుద్ధిపై వ్యవసాయ శాఖ సిబ్బందితో అవగాహన కల్పించి సలహాలు, సూచనలు కూడా ఇచ్చామని తెలిపారు.



## విత్తన పంపిణీ ఇలా..

అనంతపురము రూరల్ మండలంలో 2024 ఖరీఫ్ సాగుకు రైతులకు అవసరమైన విత్తన పంపిణి వివరాలు ఇలా వున్నాయి. మండలానికి 2,360 క్వింటాళ్లు కె6 వేరుశెనగ విత్తనకాయలు రాగా 2,646 మంది రైతులకు 2,262 క్వింటాళ్లు పంపిణి చేసినట్లు వ్యవసాయాధికారిణి శశికళ తెలిపారు. టిసీజీఎస్ రకం వేరుశెనగ విత్తనాలు 100 క్వింటాళ్లు మండలానికి రాగా 73.50 క్వింటాళ్ల విత్తనాలను 80 మంది రైతులకు పంపిణి చేశామని తెలిపారు. 160 క్వింటాళ్ల కందులు మండలానికి రాగా 37.40 క్వింటాళ్లను 277 మంది రైతులకు పంపిణి చేశామన్నారు. జిలుగ విత్తనాలు 20 క్వింటాళ్లు మండలానికి రాగా 62 మంది రైతులకు 20 క్వింటాళ్లు పంపిణి చేశామన్నారు. పిల్లి పెసర విత్తనాలు 5 క్వింటాళ్లు రాగా 18 మంది రైతులకు 5 క్వింటాళ్లు పూర్తిగా పంపిణి చేశామని వ్యవసాయాధికారి శశికళ తెలిపారు.

# నిరంతరం విద్యుత్ సరఫరా చేయండి

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం విద్యుత్ సరఫరా అందించాలని రామరాజుపల్లి సర్పంచు డీసీ ముత్యాలురెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీడీఓ శ్రీనివాసరావు, జడ్పీటీసీలావనూరు శోభారాణి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డి, ఈఓఆర్డీ శశికళ, ఏఓ లీనావసుంధర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతల వల్ల ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తుతోందన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగితే తాగునీటి ఎద్దడిని అరికట్టవచ్చునన్నారు. రెవెన్యూ అధికారులు చేపట్టిన రీ సర్వే రైతుల పాలిటశాపంగా మారిందన్నారు. రీ సర్వే పేరుతో రెవెన్యూ అధికారులుచేతులు దులుపుకున్నారు. రైతులకు నేటికీ సమస్యలు తీరడం లేదన్నారు. రీ సర్వేతో మరిన్ని సమస్యలు తలెత్తాయన్నారు. రైతు భూమిని అమ్మాలని చూస్తే భూములు అమ్ముడు పోవడం



లేదన్నారు. ఇలా ఎంతో మంది అవసరాలు తీర్చుకోలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారుల వరకూ తీసుకువెళ్లినా సమస్యల పరిష్కారం కాలేదన్నారు.దీంతో వైసీపీ ప్రభుత్వం కూలిపో యిందని ఎంపీపీ భోగాతి మురళీ మోహన్ రెడ్డితో పాటు రామరాజుపల్లి సర్పంచ్ డీసీ ముత్యాలురెడ్డి మండిపడ్డారు. అధికా రులు వల్లనే వైసీపీ ప్రభుత్వం కూలిపోయిందని ఆరోపించారు. ఇతర మండలశాఖాధికారులు తమ శాఖపరమైన సమాచారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయానాయక్, ఏపీఓ మల్లేశ్వరి, ఫారెస్టు బీట్ ఆఫీసర్ చంద్ర, ఈఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం

**- క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**
**- ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరుతూ ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డికి ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం మండలంలోని నాగులూరు గ్రామంలో ఉన్నటువంటి పీసీఎంఆర్ పాఠశాల వారు ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ ఉన్నారని, శుక్రవారం రోజున సాయంత్రం విద్యార్థులను ఇంటిదగ్గర వదలడానికి వెళుతున్న పిసిఎంఆర్ స్కూల్ బస్ ధర్మవరం పట్టణంలోని శివానగర్ దగ్గర బస్సు బ్రేక్ డౌన్ అవ్వడం జరిగింది అని తెలిపారు. విద్యార్థుల నుండి వేలకు వేల బస్సు ఫీజులు వసూలు చేస్తూ, కనీసం బస్సు కండిషన్ కూడా లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. అదేవిధంగా బస్సు సీట్లకు అంటే అదనంగా విద్యార్థులను స్కూల్ బస్సులో విద్యార్థులను ఎక్కించుకుంటున్నారని, ధర్మవరం పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాల వారు స్కూల్ బస్సులో సీట్ల కంటే ఎక్కువ మందిని స్కూల్ బస్సులో తీసుకెళ్తున్నారనీ



ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడు తొండడం సరైన పద్ధతి కాదని తెలిపారు. తక్షణమే అధికారులు తనిఖీ చేసి, ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొండి నందకిషోర్, రవి, నాని సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# 21న అకల్కోట్ వలిస్వామి ఆశ్రమంలో గురుపూజోత్సవం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీ లోని స్వామి సమర్థ అక్కలకోట మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో నేడు గురుపూజోత్సవం నిర్వహిస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 7:30 గంటలకు సద్గురు వలి స్వామి ఆశ్రమంలో గణపతి పూజ, దత్తాత్రేయ , శిరిడి సాయిబాబా గురువులకి అభిషేకం, అష్టోత్తర నామాలు పుష్ప మాలలతో అలంకరణ ఉంటుందన్నారు. 10 గంటలకు మాస్టర్ సాయి హర్షిత్ వారి బృందం చే భజన, మధ్యాహ్నం 1 గంటకు మహా మంగళహారతి



తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. గురు పౌర్ణమి కి వచ్చిన భక్తాదులందరికీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి దగ్గర నుంచి ఫోటోలు తీయించి అందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# సంగాల చెరువుకు నీరు తీసుకొస్తాం

**-ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హామీ**

**-వందలాది మంది రైతులకు ఉపయోగం చేకూరే అవకాశం**



**ధర్మవరం మేజర్ న్యూస్** బత్తలపల్లి మండ లంలోని సంగాల చెరువుకు నీరు తీసుకొస్తామని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆయన సంగాల చెరువు పరిశీలనతో పాటు యర్రగుంట పల్లి ప్రాంతాల్లో పర్యటించారు. గ్రామాల్లో రైతులనడిగి నీటి సమస్య గురించి ఆరా తీశారు. చెరువుకు నీరు వచ్చే మార్గం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని.. పంటలు సరిగా సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ సంగాల గ్రామంలో చెరువుకు నీరు కావాలని రైతులు ఎప్పటి నుంచో అడుగుతున్నారని.. కచ్చితంగా ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. రావులచెరువు నుంచి యర్రగుంటపల్లి మీదుగా సంగాలకు నీరు తీసుకొస్తామన్నారు. త్వరలోనే దీనిపై మంత్రి సత్యకుమార్ తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రామంలోని రైతుల ఇబ్బందులు తీరుస్తామన్నారు. దీని ద్వారా చెరువు ఆయకట్టుతో పాటు బోరు బావులు కూడా రీఛార్జి అవుతాయని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్ చౌదరి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, విజయ సారథి చౌదరి, రావులచెరువు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ దారుణ హత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సీసీ కొత్తకోట సమీపంలో ఉడతరాల్ల గుట్ట వద్ద వెల్దూరి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తాడిమర్రి సూర్యనారాయణ (48) ఈ నెల 19వ తేదీ రాత్రి దారుణంగా కొంతమంది దుండగులు హత్య చేసి పరారయ్యారు. ఉడతరాల గుట్ట వద్ద గల ఉన్న రైతులు సమాచారాన్ని పోలీసులకు, వెల్దుర్తి గ్రామములోని కుటుంబ సభ్యులకు అందజేశారు. సంఘటన స్థలానికి రూరల్ ఎస్సై నరేంద్రతో పాటు సిబ్బంది చేరుకొని హత్య జరిగిన తీరును వారు పరిశీలించారు. రాళ్లతో కొట్టి కొంతమంది దుండగులు చంపివేశారని పోలీసులు తెలిపారు. మృతుడు స్వగ్రామం ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలానికి చెందినవాడు అని, కుటుంబ పోషణ దృష్ట్యా వెల్దుర్తి గ్రామానికి చేరుకొని ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. మరి సూర్యనారాయణ ను ఎవరు చంపారు? అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. తదుపరి డాగ్స్ స్క్వాడ్ కూడా తెప్పించి, పరిశీలించారు. 22 సంవత్సరాల కింద వివాహం జరిగి అన్యోన్యంగా వారి జీవనం కొనసాగేది. వెల్దుర్తి లో గాని, వేరే మండలంలో గాని స్నేహితుడు గాని, శత్రువులు గాని చంపారా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. తదుపరి మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, సవ పరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ దారుణ హత్యను తొందర్లోనే చేదిస్తామని రూరల్ ఎస్సై తెలిపారు. మృతునికి భార్య కృష్ణవేణి తో పాటు, శిరీష, నందిని మన కూతుర్లు, కుమారుడు వంశీకృష్ణ ఉన్నారు. ఆటో డ్రైవర్ గా సూర్యనారాయణ మంచివాడు అని గ్రామస్తులు కూడా తెలుపుతున్నారు. మరి ఎందుకు సూర్యనారాయణ ను ఇంత కిరాతకంగా దారుణంగా, చంపాల్సి వచ్చిందో పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. మొత్తం మీద కుటుంబంలో పోషించే వ్యక్తి చనిపోవడం వల్ల, ఆ కుటుంబం దిక్కులేనిది అయిందని స్థానికులు వాపోయారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువులు కోరుతున్నారు.

## మోటార్ వాహన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :**



మోటార్ వాహన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని లాయర్ బాలసుందరి, హెడ్ కానిస్టేబుల్ పవన్ కుమార్, పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్సీ సర్కిల్లో గల శ్రీ సాయి కృప జూనియర్ కళాశాలలో మోటార్ వాహన చట్టాలపై కోర్టు, పోలీస్ శాఖ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాలసుందరి, పవన్ కుమార్, ప్రదీప్ లు మోటార్ వాహన చట్టాలపై గల వివరాలను, జరిమానాలను, మోటార్ వాహన చట్టాలను ఉపయోగించుకునే విధానాన్ని వారు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టూ వీలర్ వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలని, ఫోర్ వీలర్స్ వారు తప్పక సీటు బెల్టు ధరించాలని, చట్టాలను అతిక్రమిస్తే శిక్షలు భారీగా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని, అలా ఇస్తే అది చట్టరీత్యా నేరం కావడంతో పాటు, వారు డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణాలు కూడా కోల్పోతారని తెలిపారు. నేటి వాహన చట్టంలో జరిమానాలు అత్యధిక మొత్తములో కలవని వారు వాటి వివరాలను తెలియజేశారు. జూలై నెల అంతా ఈ వాహన చట్టాలపై అందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు భగవంతు రెడ్డి, చంద్ర, విద్యార్థులతో పాటు ఆధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

**- అర్చకులు రాజేష్ ఆచార్యులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని, అప్పుడే కుటుంబంలో చక్కటి మనశ్శాంతితో పాటు సుఖవంతమైన జీవితం లభిస్తుందని అర్చకులు రాజేష్ ఆచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీష్, కార్యదర్శి జింక రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీనివాస నగర్లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 13వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు ప్రతి శనివారం ఏడు శనివారాల వ్రతం యొక్క కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే 30 మంది మహిళల చేత సామూహిక ఏడు శనివారాల వ్రతమును రాజేష్ ఆచార్యులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సామూహిక వ్రతం రెండు గంటల పాటు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో కోశాధికారి చెన్నంశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చెన్నం శెట్టి రమేష్ తో పాటు శ్రీవారి సేవకులు, 30 మంది మహిళలు పాల్గొన్నారు.



## నేడు గురుపౌర్ణమి వేడుకలు



**ధర్మవరం మేజర్ న్యూస్** పట్టణంలోని పుట్టపర్తి రహదారి ప్రక్కన ఉన్న షిర్డీ సాయి బాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిం చనున్నట్టు ఆలయ కమిటి ప్రతినిదులుశనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు కాగడహారతి, 6గంటలకు అభిషేకం, 7గంటలకు ఏకాహము, 8గంటలకు సత్యనారాయణస్వామివ్రతం అనంతరం 8-30 గంటల నుం డి రాత్రి 10గంటల వరకు పాదర్శనం కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా అదే రోజే 11గంటల నుండి అన్నసంతర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు. 22న ఉదయం 7-30గంటలకు అభిషేకం, 9గంటలకు లక్షకుసుమార్చన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తొగట వీర క్షత్రియ నాయకుడికి సన్మానం

**-పేద, ధనిక భేదాలు లేకుండ ముందుకెళ్దాం - సిసి హరి**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :**



మండల కేంద్రంలో తొగట వీరక్షత్రియ సేవా సమితి కమిటికీ అధ్యక్షుడిగ మాస్టర్ వీవర్ సిసి హరి ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగ శనివారం సిసి హరి నివాసంలో తొగటవీర క్షత్రీయ యువత ఆయన్ని కలిశారు. నేసే కులస్తుల అభ్యున్నతికి అందరం కలిసి కృషి చేద్దాం అని, నిస్వార్థమైన అభివృద్ధి చేకురాలని యువకులు తెలిపారు. సిసి హరిని శాలువాతో సన్మానించి పూల మాలలతో గౌరవించారు. అదేవిధంగ ఈ కమిటి ఏర్పాటుకు కృషి చేసిన మాస్టర్ వీవర్, మాజి సర్పంచ్, చౌడేశ్వరీ ఆలయ కమిటి అధ్యక్షుడు డిసి ఈశ్వరయ్య తొగటవీర క్షత్రీయ కమిటి సభ్యులకు అభినందనలు తెలిపారు, గ్రామంలో పేద ధనిక అనే తేడా లేకుండా ఒకరినొకరు గౌరవించుకుంటూ అభివృద్ధి వైపు అడుగులు వేద్దామని చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లానరసింహ, డిబి అశోక్, నిమ్మకాయల సుబ్బు, కాచర్ల నరేష్, యరజోడు లోకేష్, బండారు చిట్టి, చింతా పురుషోత్తం, డిబి శ్రీకాంత్, బండారు ధన లు పాల్గోన్నారు.

## డబ్బులు ఇవ్వలేదని తల్లితో గొడవపడి యువకుడు ఆత్మహత్య



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తాగుడుకు బానిసై తరచు తల్లితో గొడవ పడుతూ మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ మద్దిలేటి తెలిపిన వివరాల మేరకు... గోరంట్ల మండలంలోని బెల్లాల చెరువు గ్రామానికి చెందిన వెంకటేష్ (24) అను యువకుడు ఎలక్ట్రిషన్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే మద్యానికి బానిసై తరచు తల్లితో డబ్బులు ఇవ్వాలని అందులో భాగంగా పొలం అమ్మిన డబ్బులు తనకు వాటా ఇవ్వాలని శుక్రవారం రాత్రి గొడవపడ్డాడు. అయితే తల్లి రత్నమ్మ డబ్బులు ఇవ్వకపోవడంతో రాత్రిలో తను కాపురం ఉన్న ఇంటిలోనే తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఇంటి ముందు నిద్రిస్తున్న తల్లి తలుపులు తీయకపోవడంతో శనివారం ఉదయం చుట్టుపక్కల వారి సహాయంతో తలుపులు పగలగొట్టి చూడగా పైకప్పుకు వేలాడుతూ మృతి చెందాడు. దీంతో మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి తల్లి రత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెనుకొండకు కొత్త బస్సు సర్వీసులను మంజూరు చేయాలి

**- రవాణా శాఖ మంత్రిని కోరిన మంత్రి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ప్రయాణకుల రద్దీ, కియా లాంటి పరిశ్రమల రాకతో పెరిగిన అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణం కొత్త బస్సు సర్వీసెస్ లను మా పెనుకొండకు మంజూరు చేయాలనీ రవాణా శాఖ మంత్రిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ కోరారు. సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం లో పెరిగిన రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెనుకొండ నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు పడకుండా కొత్త ఆర్టీసి సర్వీస్ లను మంజూరు చేయాలనీ మంత్రి సవితమ్మ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరడం జరిగింది. పెనుకొండ పట్టణం ఒక పర్యటన కేంద్రం అని, ఇంకా అభివృద్ధి కావాలంటే అవసరానికి తగ్గట్టుగా రవాణా ఏర్పాట్లు చేయాలనీ మంత్రి కోరారు. అలాగే విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు కృషితో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ రాకతో ఇంకా రద్దీ పెరిగిందని, కానీ పెనుకొండ డిపో పెట్టారు కానీ అవసరానికి తగ్గట్టుగా ఆనాటి వైస్సార్సీపీ ప్రభుత్వం బస్సు లను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, దానితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి వివరించారు. పెనుకొండ నియోజకవర్గం ఇరిగేషన్ సర్కిల్, రొద్దం మండలంలోని రొద్దం, పెద్దచెరువు మరియు కొగిర మరువ వరదల సమయంలో ఈ రెండు మరువలు తీవ్రంగా దెబ్బతిన్నందున, మరమ్మతులకు అనుమతి ఇవ్వాలని, అదేవిధంగా పెనుకొండ నియోజకవర్గం లోని అన్ని చెరువులకు సాగు నీరు ఇవ్వాలని నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని మంత్రి సవితమ్మ కోరారు.

# రోస్టర్ ప్రకారం దళిత గిరిజనులకు విద్యార్థులకు సీట్లను కల్పించాలి..

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ స్కూల్ లలో రాష్ట్ర ప్రకారం దళిత గిరిజనుల విద్యార్థులకు ప్రవేశం కల్పించాలని గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. అనంతపూర్ జిల్లా కి సంబంధించి చాలావరకు అన్ని ప్రాంతాల్లో పేదరికంతో కూడినటువంటి విద్యార్థులు ఉన్నారు. ఆ విద్యార్థుల సౌకర్యార్థం రిజర్వేషన్ ప్రకారం సీట్లను భర్తీ చేయాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాకు సంబంధించి సోషల్ వెల్ఫేర్ డి సి ఓ రాష్ట్ర ప్రకారం సీట్లు ఇవ్వకుండా మోస పూర్వకంగా పేదవారికి ప్రవేశం కల్పించకుండా ఉన్నటువంటి డిసిఓ అయినటువంటి మురళీకృష్ణను వెంటనే జిల్లా ఉన్నతాధికారు లు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. వెంటనే స్పందించకపోతే దశల వారీగా డిసిఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని కూడా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షులు మధు నాయక్, గిరిజన నాయకులు పాల్గొన్నారు

# పూలకుంటపల్లిలో మొహరం వేడుకలు



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పూల కుంట్ల పల్లి గ్రామం లో మొహరం వేడుకలు జరుగుతు న్నాయి. శనివారం మొహరం వేడుకలలో ఆంధ్రప్రదేశ్ పంచా యతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్య క్షులు వర్ల శంకర్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారి ని దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఈ పండుగని జరుపు కోవాలని, గ్రామ ప్రజల కు మంచి జరగాలని మరియు స్వామి వారి ఆశీస్సులు ఎల్లా వేలళు ఉండాలని మొక్కు కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ముజావరి సుభాన్, గ్రామ పెద్దలు వెంకట రమణా రెడ్డి, ప్రభు, అంజి, గొజ్జు వెంకట రెడ్డి,వారి చిన్న నాటి మిత్రులు బృందం జి ఎల్ డి షుకూరు,బషీర్, మహమ్మద్, అంజి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

### – వైద్యాధికారి అలేఖ్య



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రస్తుతం వర్షాకాలం నడుస్తోందని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించా లని మండల వైద్యాధి కారిని అలేఖ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బాలే పల్లితాండా, రాజమొల్లపల్లి తాండాలలో వైద్య శిబిరం నిర్వహించి 61మందికి మందులు అందించారు. 23 మందికి రక్త నమూ నాలు సేకరించి, ఆ గ్రామంలో సెప్మోత్రిమ్ స్ప్రేయింగ్ చేయిం చామన్నారు. ఇంటింటా తిరుగుతూ సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు సూచనలు అ%శీ%దిం చారని తెలిపారు. డాక్టర్ అలేఖ్య మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరుగు నీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని,అనారోగ్యం అనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి రావాలని తెలియజేశారు. కార్యక్రమంలో సి.ఎచ్. వో రామచంద్రా రెడ్డి, సూపర్వైజర్లు సుధాకర్, రెడ్డెమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, ఎమ్.ఎల్. ఎచ్.పిలుతశ్లింభాను, హరిత, శాంతి, శ్రావణి, మౌనిక, మాధురి, గాయత్రి, ఏ.ఎన్.ఎమ్ లు ఈశ్వరమ్మ, షరీపా, భాగ్యమ్మ, రోజా, వనజ, రుక్మిణి, యోగి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు గురు పూర్ణిమ వేడుకలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్:పట్టణంలోని వాణి వీధిలో ఉన్న శ్రీ షిర్డీ సాయి ఆలయంలోను, కోనేరు సమీపంలో ఉన్న శిరిడి సాయి ఆలయంలోనూ, హిందూపూర్ క్రాస్ లోని శిరిడి సాయి బాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయా కమిటీ సభ్యులు తెలిపారు. వాణి వీధిలోని షిరిడి సాయినాథుని ఆలయంలో గురుపూర్ణిమ వేడుకలకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. బాబా దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల, అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఖాద్రి దివ్యాంగుల సంఘానికి పేపర్ ప్లేట్స్ మిషన్ వితరణ

### – కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట
### – దివ్యాంగుల భవన నిర్మాణానికి కృషి చేస్తా... ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ ఖాద్రి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి శనివారం వాల్మీకి పాఠశాలల యాజమాన్యాల అధినేత పవన్ కుమా ర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభిజ్ఞా ఫౌండేషన్ వారి తరపున దాదాపు రూ.3 లక్షల పైగా విలువ చేసే పరికర యంత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభిం చారు. డివిజన్ లోని దివ్యాంగులు అందరూ కందికుంట వెంకట ప్రసాద్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కందికుంట మాట్లాడుతూ పార్టీ లకు అతీతంగా ఈ పేపర్ ప్లేట్లు యంత్రాన్ని దివ్యాంగులకు వారి స్వయం ఉపాధి కొరకు విరాళంగా ప్రకటించిన అవిజ్ఞా ఫౌండేషన్ యాజ మాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడు తూ భవిష్యత్తులో వివాంగులకు మరిన్ని ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తామని, వారి అభివృద్ధి కొరకు ఎవరి ఆసరా లేకుండా ప్రభుత్వ నిధులతో ఖాద్రి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి మరిన్ని పరికరాలను సమర్పిస్తామని తెలియజేశారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకుంది. త్వరలో దివ్యాంగుల భవనానికి మరింత చేయూతని అందిస్తూ నూతన భవన నిర్మాణానికి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతేకాకుండా దివ్యాంగులకు స్వయం ఉపాధి ఏర్పాటుకై ఒక వాటర్ ప్లాంట్ మంచినీటి సరఫరా ను ఏర్పాటు చేసి చిన్న వ్యాపార అవకాశాలకు వారి అవసర నిమిత్తమై మరిన్ని సదుపాయాలను త్వరలో రూపకల్పన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి దివ్యాంగుల సంక్షేమ సంఘం తాలూకు అధ్యక్షులు కడియంపాటి సూర్యనారాయణ చారి, వెంకటరమణ , రామాంజనేయులు ,గోపాల్ నాయక్ , ఆంజనేయులు ,గంగాధర్ ,హరి ప్రసాద్ కుటాగుల్ల వెంకటరమణ పాల్గొన్నారు.

# నేడు గురు పౌర్ణమి వేడుకలు

### – వేడుకలకు అందరూ ఆహ్వానితులే..



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పడుచూరి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా నేటి ఉదయం 6:15 కు కాకడ హారతి, 7 గంటలకు మంగళ స్నానం, 7:30, విష్ణు సహస్ర నామావళి పారాయణం, 8.00 మంగళ వాయిద్యా లతో ఆలయ ప్రక్కన ఉన్న అక్కదేవతలకు పూజా కార్యక్రమాలు, 9:30 గంటలకు శ్రీ సాయి సత్య వ్రతము, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, తీర్థ ప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5:30 గంటలకు మంగళ వాయిద్యాలు భజనలతో బాబా వారి ఉత్సవ విగ్రహం ఆలయం ప్రాంగణంలో ప్రాకారోత్తం చేయుట, 6 గంటలకు ధూప్ హారతి, రాత్రి 7 గంటలకు సాయి నామ భజనలు, 7:30 గంటలకు బాబా పల్లకి సేవ, 8 గంటలకు శేజ హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ జన్మదిన వేడుకలను శనివారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు ఇన్చార్జ్ సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వైసీపీ పార్టీ కార్యాలయంలో మక్బూల్ అహ్మద్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆపై ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు లింగాల లోకేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మడకశిర నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలి

### – జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి

రోళ్ళ, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలోని రోళ్ళ మండలం జనసేన పార్టీ క్రియాశీల సభ్యుత్వ వాలేంటీర్లులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలని మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి.రంగస్వామి తెలిపారు. రోళ్ళ మండలంలో క్రియాశీల సభ్యత్వంను మరింత ఎక్కువ మందిని చేర్పించాలని, అలాగే జనసేన పార్టీలోకి వచ్చే వారిని చేర్పించుకోని మడకశిర నియోజక వర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానన్నారు.



# ఔదార్యం చాటుకున్న జనసేన తోట ఓబులేసు...

### వేణుగోపాల్ నగర్ షిరిడి సాయిబాబా ఆలయం అన్నదానం కార్యక్రమానికి బియ్యం ప్యాకెట్లు వితరణ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అనంతపురం వేణుగోపాల్ నగర్ శిరిడి సాయిబాబా ఆలయంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు తన వంతు సహాయంగా బియ్యం ప్యాకెట్లను వితరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత మూడు సంవత్సరాలుగా ఆలయంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి సహకారం అందిస్తున్నానన్నారు. సాయిబాబా శుభాశీస్సులు తమపై ప్రజలందరిపై ఉండాలని తోట ఓబులేసు కోరారు.

### హాస్టల్స్ విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నాయకుల ఆరా..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ హాస్టల్స్‌లో వసతి పొందుతున్న విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా అనంతపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నగరంలోని నెంబర్ 2,4 హాస్టల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్స్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. హాస్టల్స్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్స్ లో నెలకొన్న ప్రతి సమస్యను గుర్తించి వాటిని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తీసుకెళ్లి హాస్టల్స్ లో విద్యార్థుల సమస్యల పరిష్కారంతోపాటు, హాస్టల్స్ మరమ్మత్తుల కోసం నిధుల విడుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కుళాయి స్వామి, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ ,ఉమా మహేష్ ,నగర నాయకులు పవన్ కుమార్ ,తారక్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి వనరులు సద్వినియోగం చేసుకోవాలి..

**– గత వైకాపా పాలకుల నిర్లక్ష్యానికి యోగివేమన రిజర్వాయర్ బలి**

**– టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్**




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వర్షాభావ పరిస్థితిలలో రాయలసీమలో లభ్యమయ్యే కొద్దిపాటి నీటి వనరులను సద్వి నియోగం చేసుకునే లా నూతన కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని, గత వైకాపాలన లో చేపట్టిన నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సాగునీటి సమస్య నెలకొందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి సమీపాన గల యోగివేమన రిజర్వాయర్ ఆయన పరిశీలించారు. రిజర్వాయర్ స్థితిగతులను, ఆయకట్టు వివరాలను, భద్రతను అధికారుల నుండి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితి ఉన్న ఈ ప్రాంతంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో వర్షాధారంగా నీటిని నిల్వ చేసి ఖరీఫ్ సీజన్లో సాగునీరు అందించడానికి నిర్మించిన యోగి వేమన రిజర్వాయర్ కు తగిన నీటి సామర్థ్యం కలిగి ఉందని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా, సరియైన మరమ్మత్తులు కు నోచక విలువైన వర్షాధారపు నీరు వ్యర్థంగా పోవడం జరిగిందన్నారు. వర్షాధారంగా రిజర్వాయర్ లోకి చేరే నీటిని నిలువ ఉంచడానికి, అవసరమైన సమయంలో నీటిని విడుదల చేయడానికి ఏర్పాటు చేసిన గేట్లు సైతం దినావస్థలో ఉన్నాయన్నారు. సాగునీటితో పాటు ప్రజల దాహార్తి తీర్చడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, పట్టణ ఇంచార్జ్ మనోహర్, అస్వర్థ రెడ్డి, గోపాల్ రెడ్డి, సూర్య సేకర రాజు, వినోద్, గొడ్డు మర్రి మురళి, కనుమ చంద్ర, పీరా, రంగయ్య, బండి మల్లికార్జున, కృష్ణయ్య, ఆనంద్, ఆయా గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వంకల ఆక్రమణలు ఉపేక్షించొద్దు..

**– మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో వంకలు,కాలువల ఆక్రమణలను ఉపేక్షించొద్దని అధికారులకు నగర మేయర్ మహమ్మద్ వసీం ఆదేశించారు. నగరంలోని 48,32 డివిజన్ల పరిధిలోని సోమ నాథ్ నగర్,విద్యుత్ నగర్ ప్రాంతాల్లో శనివారం మేయర్ మహమ్మద్ వసీం పర్యటించారు. ఈ సందర్భంగా సోమనాథ్ నగర్ లో కొందరు మట్టిని తొలి వంకను ఆక్రమించడంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిందని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ వసీం అధికారులను పిలిపించి ప్రత్యేకంగా జేసీబీ ని ఏర్పాటు చేయించి కాలువలోని ఆక్రమణలను దగ్గరుండి తొలిగిం పచేశారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ వంకలు, కాలువలను ఎవరూ అక్రమిం చకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.వంకలు అక్రమించకుండా ప్రొటక్షన్ వాల్ నిర్మించాలని ఆదేశించారు.వర్షాలు కురుస్తున్నందున కాలువల్లో పూడికతీత ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్లు శ్రీనివాసులు,కమల్ భూషణ్,ఈఈ సూర్య నారాయణ, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి,డీఈ రవీంద్రారెడ్డి,వైసీపీ నాయకులు శీనా తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ

# రఘువీరా టవర్స్ వద్ద ఆగిన 108

**– ఇందులో లోతుగా ఎంక్వయిరీ చేయగా యధా డిస్టిక్ మేనేజర్ తథా సిబ్బంది అన్నట్టుగా పనితీరు..**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎక్కడపడితే అక్కడ అంబులెన్సులు ఆపుతున్న కూడా పట్టించుకోని 108 డిస్టిక్ మేనేజర్ .అంబులెన్స్ డ్రైవర్లు వ్యక్తిగత అవసరాల కోసం అంత ట్రాఫిక్ లో అంబులెన్స్ ఆపుతున్న కూడా చూసి చూడనట్టు ఉంటున్న డిస్టిక్ మేనేజర్, ఎందుకనగా ఆయనే అందుబాటులో ఉండడం లేదు, కనుక ఆ సిబ్బంది కూడా వారికి నచ్చిన విధంగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా జిల్లా మేనేజర్ గత పది రోజులు కాలంలో అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావే శానికి గైర్హాజరయ్యారు. అలాగే సత్యసాయి జిల్లాలో సాక్షాత్తు హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ ప్రోగ్రాం కి కూడా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ అటెండ్ కాకపోవడం గమనార్హం. అంతేకాకుండా నిన్న కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన మాతా శిశు మరణాల రివ్యూ మీటింగ్ కి కూడా డిస్టిక్ మేనేజర్ కాకుండా అతని కింద స్థాయి అధికారులు పంపడం హాస్యాస్పదం. ఈ రెడ్డికి ఎందుకు అంత సపోర్టుగా కంపెనీ వారు కావచ్చు ,లేక జిల్లా అధికారులు కావచ్చు ఎందుకు భయపడుతున్నారు అంత చిక్కడం లేదు . ఇందులో దాగి ఉన్న అంతర్యం ఏమిటో..




# సుద్దపూస మాటలొద్దు...

**– రాజకీయాలు చేయడం మాని అబివృద్ధికి కలిసిరండి**

**– జగన్‌కు మంత్రి సత్యకుమార్ కౌంటర్**



ధర్మవరం మేజర్ న్యూస్ : సుద్దపూస మాట్లాడటం మాని వికసిత ఏపీ కోసం మాతో కలిసిరావాలని వైఎస్ జగన్‌కు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్లో ట్వీట్ చేశారు. ఢిల్లీలో ధర్నా చేస్తామన్న వైఎస్ జగన్కు సత్యకుమార్ తనదైన రీతిలో కౌంటర్ ఇచ్చారు. మీ ఎమ్మెల్సీ దళితున్ని హత్య చేసి డోర్ డెలివరి చేస్తే ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదు? తాడేపల్లి ప్యాలెస్కు కూతవేటు దూరంలో అమాయకురాలిపై హత్యాచారం జరిగితే అటు పరామర్శించకపోగా కనీసం స్పందిం చలేదు.. ఐదేళ్లు ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకుల చేతిలో కాలుతుంటే ఫిడేల్ వాయిం చుకుంటూ చలికాచుకున్న మీకు ఇప్పుడు సుద్దపూస మాటలు మాట్లాడుతున్నావ్ ఇప్పటికైన నీ నీచమైన రాజకీయాలు మాని వికసిత ఏపీ కోసం ఎన్డీఏ ప్రభుత్వంతో కలిసి రావాలని ట్వీట్ చేశారు. అదేవిధంగా విచ్చలవిడిగా రాష్ట్రంలో గంజాయి వ్యా పారం చేయించియువతను మత్తుకు బానిసలు చేసి వారి భవిత్తును చిద్రంచేసి వేదాలు వల్లిస్తావా జగన్ అంటూ తన దైన శైలిలలో సత్యకుమార్ ట్వీట్చేశారు.



# విఠోబస్వామికి ఐరావత వాహన సేవ

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్ దాస్ విఠోబస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిషేక ములు, అర్చన చేశారు. మంగళవాయిద్యాల నడుమ భజనలు చేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన ఐరావత వాహనంపై విఠోబస్వామి వారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఊరేగింపులో పలు వురు భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు సమర్పించారు. అలాగే రుక్మిణిదేవి, పాండురంగ స్వామి ఉత్సవ విగ్రహాలకు పండితులు మంత్రోచ్చారణల నడుమ కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వాముల వారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు.

# కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి..

**– లక్ష నష్టం.. ప్రభుత్వం ఆదుకోవాలి బాధిత యజమాని వేడుకోలు**



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దిగువపల్లి గ్రామానికి చెం దిన ఆంజనేయులు కు సంబంధించి పది గొర్రెలు వీధి కుక్కలు దాడిలో శనివారం మృతి చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబం గొర్రెల ద్వారా జీవనా ధారం చేసుకునే గడుపుతున్నామని, నాకు కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెం దడంతో నష్ట పోయినట్లు కన్నీటి పర్యంతమయ్యారు. లక్ష వరకు నష్టం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు. తెలుగు దేశం రాష్ట్ర బిసి కార్యదర్శి అంజనప్ప, ప్రసాదు, అతనికి ధైర్యం చెప్పి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ధైర్యం చెప్పారు. ప్రభుత్వ అధికారులు స్పందించి గొర్రెల కాపరికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

# మఠం భూమిని కబ్జా చేయాలని యత్నాలు

**-ఈనెల 19న అనంతపురంలో మరొకరికి రిజిస్టర్ చేయించారు**

**-ఇందులో రెవిన్యూ అధికారుల పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది.**

**-రిజిస్ట్రేషన్ ఓకే చేస్తే చట్టపరమైన చిక్కుల్లో పడక తప్పదు**

**-ధర్మవరం సబ్ రిజిస్టరు సీపీఐ వినతి**



**ధర్మవరం న్యూస్** మండల కేంద్రమైన బత్తలపల్లిలోని 401 సర్వేనెంబరులోగల నిడిమామిడి మఠం భూమిని మాజీ ఎమ్మెల్వే అనుచరులు నకిలి పత్రాలు సృష్టించి వాటి ద్వారా మరొకరికి అనంతపురంలో రిజిస్టర్ చేయించారని వాటిని ఓకేచేయకుండా చూడాల్సిన బాధ్యత మీదేనంటూ ధర్మవరం సబ్రిజిస్ట్రర్కు సీపీఐ నాయకులు విన్నవించారు. శనివారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిమధు, రాష్ట్ర నాయకులు జింకాచలపతి ఆధ్వర్యంలో ఆ పార్టీనాయకులు ధర్మవరం సబ్ రిజిస్టర్ వెంకటరమణరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ.. బత్తలపల్లిలోని 401 సర్వేనెంబరులో ఉన్న 19-84 ఎకరాల భూమి బెంగుళూర్కు చెందిన నిడిమామిడి మఠానికి చెందినదన్నారు. ఆ మఠం భూమిని కొందరు రైతులు పంట సాగుచేయడంతో ఆ భూమిని గ్రామ కంఠంగా మారిపోయిందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే అనుచరులు కబ్జా. చేయాలని పేక్ డాక్యుమెంట్లు సృష్టించారన్నారు. వారి అక్రమాలకు అధికారులు సైతం లాలూచిపడి రికార్డుల్లో 1-బీ ఎక్కించారన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వీటిపై ప్రత్యేక సిట్ వేసి ఆక్రమార్కులతో చేతులు కలిపిన ఆర్డీఓ, బత బిలపల్లి, వీఆర్వోలపై చర్యలు తీసుకుని రికార్డులో 1-బీని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 19న మాజీ ఎమ్మెల్యే ప్రదానఅనుచరులు ఈ భూమి ఎలాగైనా కాజేయాలని కుట్రలు పన్ని ధర్మవరాన్ని కాదని అనంతపురంలోని రిజిసే షన్ కార్యాలయంలో మరొకరికి రిజిస్ట్రర్ చేయించారని తద్వారా ధర్మవరంలో ఆ రిజిస్ట్రేషన్ ఓకే చేయించుకోవడం కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారన్నారు. ఇక్కడి సబజిస్టర్ ఆక్రమార్కులకు లొంగి ఒకే చేస్తే మాత్రం అందుకు తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. సాక్ష్యాత్తు ఎండోమె ట్ కమిషనర్ హరిజవహర్లాల్ బత్తలపల్లిలోని 401 సర్వేనెంబర్ 19.84 ఎకరాలు ఇది పూర్తీగా బెంగుళూర్ కు చెందిన నిడిమామిడి మఠం భూమి అని ఇందులో ఎలాంటి క్రయవిక్రయాలు కానీ రిజిస్ట్రేషన్లు చేయరాదని నేరుగా జిల్లా రిజిస్ట్రార్ కు ఉత్తర్వులు జారీ చేసిన సంగతిని వారు గుర్తు చేశారు. అయితే కొందరు అధికారులు ఈ ఉత్తర్వులు సైతం పక్కన పడేసి ఆక్రమార్కులతో చేతులు కలపడం చూస్తుంటే ఇక్కడ ప్రజాస్వామ్యం ఉందాలేదా అన్నది స్పష్టమవుతుందన్నారు.మఠం భూమిని మరొకర్ పేక్ డాక్యుమెంట్ సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకునే అధికారం వారికి ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు. నియోజకవర్గవ్యాప్తంగా గత వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు చేసిన ఆక్రమాలు, దోపిడీలపై జిల్లాకలెక్టర్, ఎస్పీలను కలిసి పిర్యాదు చేయనున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు వెంకటనారాయణ, వెంకటస్వామి, రవికుమార్, సకలరాజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలకు సిద్ధం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక షిరిడి సాయిబాబా గుడి ఆవరణంలో 17వ గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. 21న ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు హారతులు. ఆశేష జన వాహిని మధ్య విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పౌర్ణమి వేడుకలు కు విచ్చేయుచున్న యావత్ మంది భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది భక్తాదులు హాజరవుతారని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కావున భక్తాదులు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ వారు కోరారు.